RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 72 | పేజీలు : 4 | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



భారత్ అధ్యక్షతన బ్రిక్స్ సదస్సు విజయవంతం

- పశ్చిమాసియాపై కీలక ఉమ్మడి ప్రకటన
- ఢిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సులో కీలక ఉమ్మడి ప్రకటన వెల్లడి
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సంయమనం పాటించాలని దేశాలకు పిలుపు
- ప్రధాని మోదీ దౌత్య చొరవతో భిన్నాభిప్రాయాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం

జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై 4 ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్

- మోదీ-జిన్‌పింగ్ భేటీ తర్వాత కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు
- చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోందన్న జైరాం రమేశ్
- గల్వాన్, అరుణాచల్ ప్రదేశ్‌పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్
- చైనాతో రికార్డు స్థాయిలో పెరిగిన వాణిజ్య లోటుపై తీవ్ర ఆందోళన



ఇండోనేషియాలో ఘోర నౌకా ప్రమాదం.. 130 మంది గల్లంతు

- జావా సముద్రంలో మునిగిన ఇండోనేషియా ప్యాసింజర్ నౌక
- ప్రమాదంలో 130 మంది గల్లంతు, 6గురు మృతి
- 107 మందిని సురక్షితంగా కాపాడిన సహాయక బృందాలు
- భారీ అలల కారణంగానే నౌక బోల్తా పడిందని వెల్లడి
- గల్లంతైన వారి బంధువుల ఆందోళనతో పోర్టు వద్ద ఉద్రిక్తత





డీఎస్సీ పోస్టింగ్‌లో అక్రమాలు జరిగాయి

- మెగా డీఎస్సీ: కూటమి ప్రభుత్వంపై జగన్ మరోసారి ఫైర్
- 65 మార్కుల నుంచి 77 మార్కులకు మారిన వైనంపై సందేహాలు
- అర్హత లేని టెట్ పేపర్‌తో ఉద్యోగం ఇచ్చారని విమర్శ
- ఈ స్కాంపై చంద్రబాబు నైతిక బాధ్యత వహించాల డిమాండ్

అమరావతి

టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కాం జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా మరోసారి ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా? అని ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులతో, ఏడు దశల వెరిఫికేషన్ - మిగతా3లో

వంద శాతం స్ట్రైక్ రేట్‌పై దృష్టి

సాధారణంగా ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు ముందుగా తమ ఆసక్తిని వ్యక్తం చేస్తారు. కూటమిలోని మూడు పార్టీలలో ఔత్సాహికులు తమ అభిలాషను వ్యక్తం చేస్తున్నారు ఎవరికి వారుగా ముందుగా ప్రకటించుకోవద్దని తమ పార్టీల నాయకులకు కూటమి పార్టీల అధినాయకత్వాలు హెచ్చరించిన నేపథ్యం ఉంది. అదే సమయంలో సీట్లు ఎవరికి ఎంత శాతం అన్న లెక్క ముందు తేల్చుకోవాలని చూస్తున్నారు.



అమరావతి

ఏపీలో స్థానిక సంస్థల వేడి రాజుకుంది. అయితే సాధారణంగా ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు ముందుగా తమ ఆసక్తిని వ్యక్తం చేస్తారు. అలా కూటమిలోని మూడు పార్టీలలో ఔత్సాహికులు తమ అభిలాషను వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారికంగా ఎవరూ బయటకు చెప్పలేకపోతున్నారు. దానికి కూడా కూటమిగా ఉండడం. ఎవరికి వారుగా ముందుగా ప్రకటించుకోవద్దని తమ పార్టీల నాయకులకు కూటమి పార్టీల అధినాయకత్వాలు హెచ్చరించిన నేపథ్యం ఉంది. అదే సమయంలో సీట్లు ఎవరికి ఎంత శాతం అన్న లెక్క ముందు తేల్చుకోవాలని చూస్తున్నారు. ఐక్యంగా పోటీ చేయడానికే కూటమి పార్టీలు సూత్రప్రాయంగా నిర్ణయించాయి. దాంతో సర్దుబాటు కోసం సీట్ల విషయంలో చర్చకు మూడు పార్టీల - మిగతా3లో



శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హైటెక్ భద్రత

- తొలిసారిగా సరికొత్త టెక్నాలజీల వినియోగం
- శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు
- కమ్యూనికేషన్ కోసం తొలిసారిగా జియో నెట్‌వర్క్ స్టైసింగ్ టెక్నాలజీ
- గ్యాలరీల్లో రద్దీని అంచనా వేసేందుకు 200 ఏఐ ఆధారిత కెమెరాలు
- 5,300 మంది సిబ్బంది, 3 వేల కెమెరాలతో నిరంతర నిఘా
- తోపులాటల నివారణకు దిశల వారీగా ప్రత్యేక ఎగ్జిట్ ప్లాన్ అమలు

రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్

- ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి సీఎం శంకుస్థాపన
- ఆగర్భ శ్రీమంతులకే కాదు, పేద ఆర్యవైశ్యుల బిడ్డలకు కూడా ఈ భవనం ఉపయోగపడాలి
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనం భవిష్యత్ తరాలకు పునాదులు వేయాలి
- "గతంలో సీఎంలు ఎంత మంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉండేవారు.



హైదరాబాద్:

మాజీ సీఎం రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఆగర్భ శ్రీమంతులకే కాదు, పేద ఆర్యవైశ్యుల బిడ్డలకు కూడా ఈ భవనం ఉపయోగపడాలన్నారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనం భవిష్యత్ తరాలకు పునాదులు వేయాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారని.. పేదరికం ఉన్నా కడుపులో దాచుకుంటారని కొనియాడారు. "గతంలో సీఎంలు ఎంత మంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉండేవారు. సుదీర్ఘకాలం నేను రాజకీయాల్లో రాణిస్తానని ఆయన గుర్తించారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పేవారు. ఆవేశానికి ఆలోచన తోడయితే.. భవిష్యత్ ఉంటుందని సలహా ఇచ్చారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ, దూషించరు. హైదరాబాద్‌తోనే నా అనుబంధం ముడిపడి - మిగతా3లో



మంత్రి పదవి పోయిందన్న బాధ లేదు.. కానీ!: కొండా సురేఖ

- తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నానన్న ప్రచారాన్ని కొట్టిపారేసిన కొండా సురేఖ
- మంత్రి పదవి పోయినందుకు బాధ లేదు, కానీ కారణం చెప్పకపోవడమే ఆవేదన కలిగించింది
- భవిష్యత్తులోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని స్పష్టం చేసిన కొండా దంపతులు
- స్థానిక నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి
- త్వరలో తన భర్త కొండా మురళికి పదవి వస్తుందన్న సంకేతాలు ఉన్నాయని వెల్లడి

తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్



- సైబర్ బాధితులకు రూ.42 కోట్ల వాపసు
- తెలంగాణలో మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం
- మొత్తం 1.51 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పరిష్కారం
- 3,896 సైబర్ ఫ్రాడ్ కేసుల సెటిల్‌మెంట్.. బాధితులకు రూ.42.29 కోట్ల వాపసు
- కేసుల పరిష్కారంలో హైదరాబాద్, ఖమ్మం, గద్వాల యూనిట్లు టాప్
- న్యాయవ్యవస్థ, పోలీసుల సమన్వయంతో కేసుల భారం తగ్గింపు

హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 3,896 సైబర్ మోసాల కేసులతో సహా మొత్తం 1.51 లక్షలకు పైగా రాజీపడదగిన (కాంపౌండబుల్) క్రిమినల్ కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ పోలీస్ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ సెటిల్‌మెంట్ల ద్వారా సైబర్ నేరాల బాధితులకు ఏకంగా రూ.42.29 కోట్లు తిరిగి అందజేయడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, కక్షిదారుల సమయం, డబ్బు ఆదా చేసే లక్ష్యంతో ఈ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇరు పక్షాల మధ్య రాజీ, పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ అవకాశాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు ప్రోత్సహించారు. ఇందుకోసం పరిష్కారానికి అర్హత ఉన్న కేసులను గుర్తించి, ఇరువర్గాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. - మిగతా3లో

ఆదివారం 13 సెప్టెంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

జనంలో జనం కోసం జర్నలిస్టుల సేవలు..!!

.....పాత్రికేయుల సేవలకు ఎమ్మెల్యే అమిలినేని అభినందన.

--పండుగ కానుకగా నిత్యావసర సరుకుల పంపిణీ





ప్రజలందరికీ... వినాయక చవితి శుభాకాంక్షలు..!!

....ప్రజలు పర్యావరణ హిత మట్టి విగ్రహాలను పండుగలో వినియోగించండి

అనంతపురము, సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం.

వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకోవాలని పండుగ శుభాకాంక్షలను గౌ.జిల్లా ఇంచార్జి మంత్రి మరియు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, గౌ. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక మరియు శాసన సభ వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శాసన మండలి సభ్యులు, ఎంఎల్ఏలు, జేసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ మలోల తదితరులు తెలిపారు.వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని, సామరస్య, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.











అందరి కష్టాలు బాబు భుజానికే....!!

.....ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

.....సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్

...87మందికి రూ.44 లక్షల చెక్కులు అందజేత

....ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త కుటుంబానికి 5లక్షల ఇన్సూరెన్స్ అందజేత

....ముఖ్యమంత్రి చంద్రబాబుకు మనమంతా రుణపడి ఉన్నామన్న శ్రీరామ్



ధర్మవరం సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం.

ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో ఆయన ఆదివారం రోజు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 87 మందికి 44లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల, వార్డుల నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం పట్టణంలో శాంతినగర్ కు చెందిన టిడిపి కార్యకర్త నెట్టెం కేశవ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరామ్... కేశవ్ కు పార్టీ సభ్యత్వం ఉండటంతో ఇన్సూరెన్స్ వచ్చేలా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీరామ్ చొరవతో 5 లక్షల రూపాయల ప్రమాద బీమా పత్రం పార్టీ కార్యాలయం నుంచి వచ్చింది. ఈ నేపథ్యంలో కేశవ సతీమణి నెట్టెం మహేశ్వరికి ఈ బీమా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో పాటు వారి కష్టాల విషయంలో ముఖ్యమంత్రి స్పందిస్తున్న తీరు చాలా గొప్పగా ఉందని అన్నారు. ఎంతో మందికి ఇప్పటికే సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసినట్లు చెప్పారు. ధర్మవరం నియోజకవర్గంలోనే ఈ 26నెలల్లో 3కోట్లకు పైగా సాయం చేసినట్లు వివరించారు. గతంలో ఎప్పుడు ఇలాంటి సాయం అందలేదన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఏ కష్టం ఉందన్నా... ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తున్నారన్నారు. మరోవైపు కార్యకర్తల కుటుంబానికి ఏం జరిగినా నేనున్నానంటూ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ స్పందిస్తున్నారన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కేవలం వంద రూపాయల సభ్యత్వంతో ఐదు - మిగతా3లో

పండుగ పూట.. జనానికి "పూల" సేవలు..!!

.....పర్యావరణ పరిరక్షణే జనసేన లక్ష్యం.

.....మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలోమట్టి వినాయక విగ్రహాల పంపిణీ.

కొత్తచెరువు సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం.







వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణను ఆచరణలో చూపిస్తూ, కొత్తచెరువు మండల కేంద్రంలో మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు పర్యావరణహిత వినాయక చవితి వేడుకలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పూల శివప్రసాద్ గారు మాట్లాడుతూ, జనసేన పార్టీ పర్యావరణ పరిరక్షణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి, పర్యావరణహిత పండుగల నిర్వహణకు సహకరించాలని కోరారు. వినాయక చవితి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటూనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పండుగల సమయంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలను ఉపయోగించడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, పర్యావరణానికి హాని కలగకుండా ఉండాలంటే మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శులు హనుమంతు నాయక్, సల్లప్ప, కార్యదర్శి బాలినేని గంగాద్రి, అలుగంటి శేఖర్, ముత్యాల కరుణాకర్, తేజ, సాకే చిరంజీవి, రాధ కృష్ణ జనసైనికులు పాల్గొన్నారు.



చీకట్లో తోలుకో జేబు నింపుకో..!!

చీకటి మట్టి వ్యాపారం... ప్రవేటు లేఔట్లకు నల్ల మట్టి అక్రమ రవాణా.

ప్రభుత్వ మట్టితో గుంతలు పూడ్చడం... అద్భుత భూమి అంటూ ప్లాట్లు వేసి అమ్మడం.

బైపాస్ లో చుట్టూ భయం లేని మట్టి రవాణా.

4 టిప్పర్లు 1 హిటాచి లను సీజ్ చేసిన గోరంట్ల పోలీసులు



సీమ వార్త సాయంకాలం

ఆదివారం 13
సెప్టెంబర్ 2026

రాయలసీమ పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ....ఆర్గనైజింగ్ సెక్రటరీ గా భక్తవత్సలం.



గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం. అనంతపురం లోని రాజీవ్ యువజన కేంద్రం నందు పి హెచ్ ఆర్ సి జాతీయ అధ్యక్షుడు నాగేంద్ర, రాయలసీమ అధ్యక్షులు రమేష్ బాబు, స్టేట్ సెక్రటరీ రఫీ ఆధ్వర్యంలో రాయలసీమ పి హెచ్ ఆర్ సి కమిటీ హానరబుల్ ప్రెసిడెంట్ గా ప్రిన్సిపల్ డాక్టర్ వీరభద్రప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ప్రిన్సిపల్ భక్తవత్సలం కమిటీ మెంబెర్ గా హిందూపురం మునిసిపల్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ శంకరలను ఎక్స్గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భాద్యతను గుర్తుంచుకుని సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను గుర్తించి ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని భాద్యతతో మెలగాలని సమాజాసేవే పరామవదిగా పని చేయాలని, మనం నిజాయితీతో సేవ చేస్తూ వెళ్తే సమాజం గుర్తిస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు నాగేంద్ర , స్టేట్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ లాయర్ పద్మజ, స్టేట్ సెక్రటరీ రఫీ , రాయలసీమ ప్రెసిడెంట్ రమేష్ బాబు , టీడీపీ నాయకులు పూల బాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ శర్మాస్ వలితదితరులు పాల్గొన్నారు.

అందరి కష్టాలు బాబు భుజానికే....!!



-మొదటిపేజీ తరువాయి

లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చేలా చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఎంతోమంది కార్యకర్తలు కుటుంబానికి ఈ సాయం అందిందన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా ఉండటానికి ప్రతి ఒక్కరు గర్వపడుతున్నారని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్నందుకు తమకు ఎంతో సంతృప్తిగా ఉందని పరిటాల శ్రీరామ్ అన్నారు.....

జనంలో జనం కోసం జర్నలిస్టుల సేవలు..!!

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 13 సీమవార్త సాయంకాలం:

సమాజానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ నిస్వార్థంగా సేవలందిస్తున్న పాత్రికేయుల కృషిని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అభినందించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మీడియా మిత్రులకు తనవంతు పండుగ కానుకగా నిత్యావసర సరుకులను అందజేయాలని ఆయన నిర్ణయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం కళ్యాణదుర్గంలోని ప్రజావేదికలో స్థానిక నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మి రమేష్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చరవాణి ద్వారా మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. తాను చేస్తున్న మంచి పనులను అక్షర, దృశ్య రూపంలో ప్రజలకు చేరవేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాత్రికేయులు నిజమైన వారధులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రా జకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వార్తలను అందిస్తున్న ప్రతి పాత్రికేయుడికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనతో వ్యక్తిగత పరిచయం లేకపోయినా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తున్న మీడియా ప్రతినిధుల సేవలను తాను ఎప్పటికీ గౌరవిస్తానన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. పండుగ వేళ మీడియా మిత్రులను గుర్తించి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం పట్ల ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్ (వార్త), కరణం తిప్పేస్వామి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పూజారి మల్లికార్జున, సీనియర్ పాత్రికేయులు కోదండ రాములు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రజావేదిక మీడియా కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, రాజేష్, సోములకు మీడియా మిత్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈరలక్కప్ప.... నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు!

ఎమ్మెల్యే పై అ సత్యారోపణలు మానుకో
టిడిపి నాయకులు



అమరాపురం సెప్టెంబర్ 13 సీమవార్త సాయంత్రం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదని, నోరు అదుపులో పెట్టుకునిమాట్లాడాలని అమరాపురం మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్, మండల్ టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు,మాజీ మండల్ కన్వీనర్ శివరుద్రప్ప, మండల క్లస్టర్ ఇంచార్జ్ నవీన్ కుమార్, నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడు తూ ఈరలక్కప్ప నీవు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో మీ ప్రజాప్రతినిధి చేసిన అవినీతిని మడకశిర నడిబొడ్డున ఆధారాలతో సహా నిరూపిస్తాం. నీవు చర్చకు సిద్ధమా? గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు వ్యవసాయ బోర్లు వేయించుకోవాలంటే, మీ నాయకుడు దళారులను పెట్టి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? దీనిపై చర్చకు సిద్ధమా? గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు అందకుండా మీ ప్రజాప్రతినిధి కాజేసింది నిజం కాదా? దీనిపై చర్చకు సిద్ధమా? మీ ప్రభుత్వంలో అంగన్వాడీ కార్యకర్తల నియామకాల్లో ప్రతి పోస్టుకు 5 లక్షల నుండి 10 లక్షల వరకు వసూలు చేసింది నిజం కాదా? ఆధారాలతో సహా నిరూపించడానికి మేము సిద్ధం... నీవు చర్చకు సిద్ధమా? గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు పదవులు ఇవ్వాలన్నా, పదవిని బట్టి డబ్బులు వసూలు చేసింది మీ ప్రజాప్రతినిధి కాదా? శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో బినామీ కార్మికుల పేర్లు పెట్టి, మీ దళారుల అకౌంట్లలో డబ్బులు వేయించింది నిజమా కాదా? మీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఉద్యోగానికి ఒక రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేసింది మీ ప్రజాప్రతినిధి కాదా? గత ప్రభుత్వంలో వచ్చిన నిధులను ప్రజలకు ఖర్చు చేయకుండా వెనక్కి పంపించింది మీ ప్రజాప్రతినిధి కాదా? మా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలో సీసీ రోడ్లు, తాగునీటి బోర్లు, రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎస్సీ ఎస్టీ బీసీలకు స్మశానవాటికలు ఏర్పాటు, తాగునీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో 10 వాటర్ ట్యాంకులను అందుబాటులోకి తెచ్చాం. మేము చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. గతంలో మీ ప్రజాప్రతినిధి చేసిన అవినీతి సొమ్మును ప్రజలకు తిరిగి ఇప్పించగలవా? నీవు చర్చకు సిద్ధమా? మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కడ వచ్చినా తక్షణమే స్పందించి, 24 గంటల్లో ప్రజలకు నీరు అందిస్తున్నాం.నీవు సమన్వయకర్త పోస్టు పోతుందనే భయంతో మా ఎమ్మెల్యేపై నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోము. మేము చేసిన అభివృద్ధి పనుల ఆధారాలతో వస్తాం. మీరు గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో ఆధారాలతో రండని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చెన్నప్ప, టిఎన్టియుసి అధికార ప్రతినిధి మంజునాథ్, టిడిపి నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ శకునప్ప పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే మాలక్ష్యం..యువర్స్ ఫౌండేషన్ సంస్థ





ధర్మవరం సెప్టెంబర్ 13 సీమవార్త : సాయంత్రం విద్యార్థుల ఆరోగ్యమే మా లక్ష్యం అని ధర్మవరం యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, క్యాంపు నిర్వహకులు రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం సోమందేపల్లి మండలం ఆనందపురం గ్రామములో గల సీడ్స్ పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో 150 మందికి ఉచితంగా వైద్యసికిత్సలతో పాటు మందులను కూడా పంపిణీ చేశామని తెలిపారు. ఈ శిబిరంలో చిన్న పిల్లల డాక్టర్ సుబ్బారావు, కిమ్స్ హాస్పిటల్ అనంతపురం ఈ ఎన్ టి..డాక్టర్ అపర్ణ, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ నీరజ, దంత వైద్యులు డాక్టర్ మనోజ్ రోగులకు వైద్య చికిత్సలను అందించి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలపడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సీడ్స్ స్వచ్ఛంద సంస్థ వారు యువర్స్ ఫౌండేషన్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై కే శ్రీనివాసులు, ఆప్తాలమి క్ సికిందర్, గర్రె రమేష్ బాబు, కృష్ణమూర్తి ,వాసు, ఓ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిల్క్ సిటీ... గ్రీన్ సిటీగా కాలుష్యరహిత సిటీగా ఉండాలి..

ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపు

ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్



ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 13 సీమవార్త : సాయంత్రం. సిల్క్ సిటీగా ఉన్న ధర్మవరం పట్టణం గ్రీన్ సిటీగా మారాలని, అలాగే కాలుష్య రహిత పట్టణంగా ఉండాలని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆకాంక్షించారు. పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆర్యవైశ్య యువజన సంఘాన్ని శ్రీరామ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పట్టు చీరలకు ప్రసిద్ధి చెందిన ధర్మవరం పట్టణానికి మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున వస్తుంటారని,ఇలాంటి సమయంలో మన ప్రాంతం పరిశుభ్రంగా కాలుష్యరహితంగా ఉండాలన్నారు. అలాగే పెద్ద ఎత్తున మొక్కలు పెంచి గ్రీన్ ధర్మవరంగా మారాలని కోరుకున్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడకుండా మట్టి విగ్రహాలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్యరహిత సమాజం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

తుంపర్తి గ్రామం లో శ్రీ కృష్ణుని ప్రతిమ ఊరేగింపు వేడుకలు


అధ్యక్షుడు అప్పిరెడ్డి



ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 13 సీమవార్త : సాయంత్రం. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక తుంపర్తి కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు సెప్టెంబర్ 4 నుండి 13వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. చివరి రోజున తుంపర్తి గ్రామంలో శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. దీంతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి.

త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక– తుంపర్తి కమిటీ అద్యక్షుడు సభ్యులు కే అప్పి రెడ్డి ,శివారెడ్డి, ప్రతాప్ రెడ్డి, యోగానందరెడ్డి, అశోక్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి , గోవిందు, రామ్మోహన్ రెడ్డి,కాంతమ్మ, శ్రీలత, వరలక్ష్మి, లక్ష్మీ తదితరులు మాట్లాడుతూ దేవుడే మనిషి గా అవతరించి మనిషి.గా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు.

బాధితునికి ఆర్థిక సాయం అందించిన టిడిపి నేత శామీర్



ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 13 సీమవార్త : సాయంత్రం పట్టణంలోని 12వ వార్డులోని లోనికోట ప్రాంతానికి చెందిన మహమ్మద్ రఫీ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న లోనికోట టిడిపి ఇంచార్జ్ సమీర్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు.బాధితుడి పరిస్థితిపై వెంటనే స్పందించిన పరిటాల శ్రీరామ్ తన వంతు సహాయంగా రూ. 5,000/– (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. నాయకుల ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని బాధితుడు మహమ్మద్ రఫీకి అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు పరిటాల శ్రీరామ్ కి , లోనికోట టిడిపి ఇంచార్జ్ సమీర్ తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమ కష్టకాలంలో అండగా నిలిచిన టిడిపి నాయకుల దాతృత్వాన్ని స్థానిక ప్రజలు అభినందించారు.


చీకట్లో తోలుకో జేబు నింపుకో..!!



గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం. డబ్బు సంపాదనే లక్ష్యం పగల్లో కుదరలేదో చీకట్లో పని కానిచ్చేయ్ ఎలాగోలా జేబులు నిండాలి అనే తరహాలో అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణాకు తెర లేపుతున్నారు ఇటు ప్రైవేటు లేఅవుట్ యజమానులు మరోవైపు బాడుగుల కోసం టిప్పర్ మరియు జెసిపి, హిటాచి యజమానులు. ఇలాంటి సంఘటన శనివారం రాత్రి పట్టణ చివరలోని ఎర్ర చెరువు నుంచి గోరంట్ల పట్టణ చివర నూతన నిర్మాణ దశలోని బైపాస్ రోడ్డు లో కొందరు భూ వ్యాపారులు భారీ గుంతలుగా ఉన్న భూములను తక్కువ రేట్లకు భూమి కొనుగోలు చేసి చెరువుల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తొలి ఆ గుంతలను పూడ్చి చదును చేసి మాభూమి బంగారం ఇందులో ప్లాట్లు వేస్తున్నాం కొనుక్కుంటే మీకు మంచి భవిష్యత్తు అంటూ కొనుగోలుదారులను ఆకర్షించి సొమ్ము చేసుకునే తతంగం జరుగుతోందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇందులో భాగంగానే షిరిడి సాయిబాబా ఆలయం పక్కన ఉన్న ఎర్ర చెరువు నుంచి శనివారం రాత్రి సింగిరెడ్డిపల్లికి వెళ్లే దారిలో బైపాస్ రోడ్డు వద్ద ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తను కొనుగోలు చేసిన గుంతల భూమిని ఆ చెరువు మట్టితో పూడ్చి ప్లాట్లు వేసుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో అర్ధరాత్రిలో పోలీసులు ఎంటర్ ఐ అక్కడ పనిచేస్తున్న నాలుగు టిప్పర్లు, ఒక హిటాచి వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ చేసిన వద్ద భద్రపరిచారు. ఈ సంఘటనపై స్థానిక సీఐ శేఖర్ ను వివరణ కోరగా వాహనాలు పట్టుకున్న మాట నిజమేనని వాటిని విజిలెన్స్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఏది ఏమైనా డబ్బు సంపాదన కోసం అర్ధరాత్రి పూట ఇలాంటి అక్రమ మట్టి రవాణాకు తెర లేపారని ఈ రవాణా వెనుక ఎవరి హస్తముందని పలువురు చర్చించుకుంటున్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్..

సత్ప్రవర్తనతో నడుచుకోండి : సిఐ జనార్ధన్



లేపాక్షి సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంకాలం : నేరాలకు స్వస్తి పలికి సమాజంలో సత్ప్రవర్తనతో నడుచుకోవాలని హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ రౌడీ షీటర్లకు సూచించారు. ఆదివారం రూరల్ సర్కిల్ పరిధిలోని లేపాక్షి మండలంలోని పలువురు రౌడీ షీటర్లకు పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ గారి ఆధ్వర్యం లో లేపాక్షి ఎస్ఐ నరేంద్రతో కలిసి రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వ హించి, మంచి ప్రవర్తనతో జీవించాలని, ఎలాంటి నేర కార్యక లాపాలకు పాల్పడ వద్దని, ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలా పాలకు పాల్ప డుతూ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్వదినం సందర్భంగా ఘర్షణలు గొడవలకు వారిపై కఠిన చర్యలు చేపడతామని సిఐ హెచ్చరించారు. రౌడీ షీటర్లకు ముందస్తు హెచ్చరికలో భాగంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఎస్సై నరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

ఆదివారం 13 సెప్టెంబర్ 2026

హరిజన వాడ వినాయకునికి... తెలుగు తమ్ముడు మనోహర్ విరాళం.



గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలం పాలసముద్రం ఎస్ సి.కాలనీ నందు ఆదిజాంబవంతా వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయటం జరుగుతుంది ఈ సంవత్సరం వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహ ఏర్పాటు కు బి. ఏ. మనోహర్ వినాయక విగ్రహం కొరకు రూ,16 వేలు రూపాయాలు విరాళంగా కాలనీ వాసుల సమక్షం లో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్ సి కాలనీ వాసులు యువత ఆనందం హర్షం వ్యక్తపరుస్తూ మనోహర్ కి అయన కుటుంబానికి ఆ వినాయక దివ్యశిస్సులు వుండాలని మనసారా కోరుతూ ంఎ కాలనీ వాసులు ఈ కార్యక్రమం లో స్టూడియో మూర్తి పాల్గొన్నారు భవిష్యత్తులో అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తాం అని హామీ ఇవ్వటం జరిగింది. కాలనీవాసులు భవిష్యత్తులో మీకు మేము అండగా ఉంటాము అని హామీ ఇవ్వటం జరిగింది.

నల్లమాడలో ఘనంగా నూతన ఉట్లమాను ఏర్పాటు.

పూజలు నిర్వహించిన ఫ్రెండ్స్ గణేష్ టీం మరియు గ్రామ పెద్దలు



నల్ల మాడ సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం. నల్లమాడ మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి ఆలయం వెనుక భాగంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన ఉట్ల స్తంభానికి(ఉట్లమాను) ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు.ఫ్రెండ్స్ గణేష్ టీం మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉట్ల స్తంభానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి, కర్పూర హారతులు సమర్పించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం (తేదీ 14) నాడు ఉట్ల స్తంభం(ఉట్ల మాను)ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉట్ల స్తంభాన్ని(ఉట్ల మాను) అధిరోహించిన వారికి రూ. 5116 నగదు బహుమతిగా అందజేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఫ్రెండ్స్ గణేష్ టీం మరియు గ్రామ పెద్దలు కోరారు.ఈ పూజా కార్యక్రమంలో ఫ్రెండ్స్ గణేష్ టీం సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'లేపాక్షి తైలవర్ణ చిత్రాలు అద్భుతం'

లేపాక్షి ఆలయంలో....తెలంగాణ అధికారి శ్రీనివాసరాజు



లేపాక్షి: సెప్టెంబర్ 13: సీమ వార్త సాయంత్రం. శ్రీ సత్య సాయి జిల్లా లేపాక్షిలో వెలసిన శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి గుడిలో శిల్పకళతోపాటు, తైలవర్ణ చిత్రాలు అత్యద్భుతంగా ఉన్నాయని 'తెలంగాణ రాష్ట్ర స్థిరాస్తి నియంత్రణ ప్రాధికార సంస్థ ' అధ్యక్షుడు శ్రీకేఎస్ శ్రీనివాసరాజు అభిప్రాయపడ్డారు. కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా ఆయన లేపాక్షి శ్రీదుర్గామాత, శ్రీపాపనాశేశ్వర, శ్రీవీరభద్ర స్వామి లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడి ఎదుట ఉన్న మహా మండపం పైకప్పు పైగల వీరభద్ర స్వామి మహోగ్ర రూపంలో తీర్చిదిద్దిన అతిపెద్ద తైల వర్ణ చిత్రం విజయనగర సామ్రాజ్య చిత్రకారుల ప్రతిభకు నిదర్శనమని అన్నారు. అదేవిధంగా వటపత్రశాయిగా పిలవబడుతున్న చిన్ని కృష్ణుని రంగుల చిత్రం నాట్యమండపానికి సరికొత్త అందాలను చేకూర్చిందని శ్రీనివాసరాజు పేర్కొన్నారు. నేలను తాకని ఆకాశ స్తంభం, నాగలింగం, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి బసవయ్య నాటి శిల్పుల ప్రతిభకు తార్కాణంగా ఉన్నాయని ఆయన కొనియాడారు. లేపాక్షి ఆలయ చరిత్ర, శిల్పకళ విశిష్టతను చరిత్రకారుడు మైనాస్వామి వివరించారు. తాను రాసిన లేపాక్షి పుస్తకాన్ని శ్రీనివాసరాజు మిత్ర బృందానికి మైనాస్వామి బహుకరించారు. నేషనల్ హైవేస్ సలహాదారుడు శ్రీకె.నయీముల్లా, శ్రీసుధాకరరెడ్డి (ఆర్ అండ్ బి), శ్రీ విజయ నాయుడు (అమరరాజా), డాక్టర్ రఘురామిరెడ్డి, డాక్టర్ ఎస్.రామ్మోహన్ తదితరులు వీరభద్ర స్వామి సన్నిధిని దర్శించారు

రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రలు ఆపండి

వేల టీఎంసీలు సముద్రం పాలు

రాయలసీమకు మాత్రం నీళ్లేదా? – నాగార్జున రెడ్డి ఆవేదన



తాడిపత్రి , సెప్టెంబర్ 13 సాయంత్రం: కన్నబిడ్డల కన్నా ఎక్కువగా ప్రేమించి పెంచుకున్న చీనీ చెట్లు కళ్ల ముందే ఎండిపోతుంటే చూస్తూ నిలబడాల్సిన దుస్థితి రాయలసీమ రైతులకు వచ్చిందని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తుంగభద్ర సమాంతర కాలువ, గుండ్రేవుల, వేదవతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం వంటి ప్రాజెక్టులను రాజకీయ కుట్రలతో అడ్డుకుంటూ వేల టీఎంసీల నీటిని సముద్రం పాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ప్రాంతం నుండే ముఖ్యమంత్రులుగా ఎన్నికైనా శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని విమర్శించారు. వెంటనే రాయలసీమలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

వినాయక చవితి వేళ ఎమ్మెల్యే స్పెషల్ డ్యూటీ

స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేసిన జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి, సెప్టెంబర్ 13 సాయంత్రం : తాడిపత్రి పట్టణంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా భారీగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా తాడిపత్రి పట్టణంలో జనసందడి ఒక్కసారిగా పెరిగింది. భారీగా వాహనాలు రోడ్లపైకి రావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి స్వయంగా ట్రాఫిక్‌లోకి దిగారు. వాహనాలను ఒక్కొక్కటిగా క్రమబద్ధీకరిస్తూ రాకపోకలకు అంతరాయం లేకుండా దగ్గరుండి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే స్వయంగా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేయడంపై వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వినాయక చవితి వేడుకల నేపథ్యంలో పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

చల్లా సుబ్బారాయుడు సేవలు చిరస్మరణీయం - వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి, సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం : మాజీ మంత్రి కీ.శే. చల్లా సుబ్బారాయుడు వర్ధంతి సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాడిపత్రి రాజకీయ చరిత్రలో చల్లా సుబ్బారాయుడు ది ప్రత్యేక స్థానమని, పేద ప్రజల సంక్షేమం కోసం, తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తాడిపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన చూపిన బాటలోనే ప్రజా సేవలో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో , పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధర్మవరం ఏపీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 13 సీమవార్త సాయంకాలం : ఉమ్మడి అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు రేపటి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ ఆదేశాల మేరకు... ధర్మవరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన,ధర్మవరం ఏపీడబ్ల్యూ జేఎఫ్ డివిజన్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు కె. మురళీగౌడ్ నేతృతములో ఏకగ్రీవంగా కమిటీను అందరి ఆమోదం మేరకు తీర్మానం చేయడం జరిగింది.డివిజన్ కమిటీ.... గౌరవాధ్యక్షులు – సి.మురళీ గౌడ్,అధ్యక్షులు బి.వెంకటేశ్వరచౌదరి,ఉపాధ్యక్షులుగా – జి రాజా,పి.నాగార్జున, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి – గంటపార నాగరాజు,సహాయ కార్యదర్శిలు– శ్రీనాథ్ గౌడు, మంజునాథ్,కోశాధికారి – ఎస్. అబ్దుల్లా,కార్యవర్గ సభ్యులు– కోటి వెంకటేష్,సుబ్రహ్మణ్యం, నరసింహమూర్తి, బాబయ్య, దేవేంద్ర, మల్లికార్జున, చెన్నప్ప లను నియమించడం జరిగింది.తదుపరి వినాయక చవితి పండుగ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సభ్యులందరికీ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

కాషాయ స్త్రీ లకు...పండుగ పసుపు, కుంకుమ.

....పట్టు చీరలు అందజేసిన....బిజెపి మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ

----వినాయక చవితి సందర్భంగా బీజేపీ మహిళలకు ఆత్మీయ సత్కారం



గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలో భారతీయ జనతా పార్టీలో అనేక సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్న మహిళలకు వినాయక చవితి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ, ఆయన సతీమణి ఆధ్వర్యంలో పసుపు కుంకుమ, పట్టుచీరలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలను తమ స్వగృహానికి ఆహ్వానించి సాంప్రదాయ పద్ధతిలో పసుపు కుంకుమ పెట్టి, పట్టుచీరలు అందజేసి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న మహిళలను గౌరవించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు సాంప్రదాయబద్ధంగా పసుపు కుంకుమ, పట్టుచీరలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి, మార్కెట్ డైరెక్టర్ రామాంజనమ్మ, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పార్వతీబాయి, శాంతమ్మ, అలివేలు, మండల ప్రధాన కార్యదర్శి బజంత్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన మాదిగ విద్యార్థులకు అవార్డులు.

సత్య సాయి జిల్లా టాపర్ కాశి వెన్యా సౌపర్ణిక కు బహుమతి అందజేత.





గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త సాయంత్రం. ప్రతి యేటా అత్యంత వెనుకబడిన మాదిగ(చమార్) విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో ని 28 జిల్లాల వారికి అందజేసే నగదు పారితోషిక ప్రోత్సాహక అవార్డ్ ల కార్యక్రమం విజయవాడ లోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శని వారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమం లో భాగంగా పెనుగొండ బహుజన చైతన్య వేదిక శ్రీ శివరామ కృష్ణ స్పాన్సర్ చేసిన 10,000 రూపాయలను ఎం ఈ ఎఫ్ నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మధుసూదన్ బాబు చేతుల మీదుగా ఈఈఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె పోగు రవిరాజు ఆధ్వర్యంలో ద్రావిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ శ్రీ అక్కినేని చిన్నమల్లయ్య , శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ సలికినీడు కిషోర్ గోరంట్ల కు చెందిన కాశీ వెన్య సౌపర్ణిక కు 589 మార్కుల తో సత్య సాయి జిల్లా టాపర్ గా బహుమతి అందజేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఉన్నత స్థాయికి ఎదిగే వరకు విశ్రమించ కూడదని ప్రోత్సహిస్తూ ముఖ్య అతిథులు అయిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మరియు ఏపీఎస్సీ కమిషన్ చైర్మెన్ కే ఎస్ జవహర్ పాల్గొన్నారు

జర్నలిజమే కాదు.. సామాజిక బాధ్యతలోనూ ముందు - ఏపీడబ్ల్యూజేఎఫ్ పై ఎమ్మెల్యే ప్రశంసల జల్లు



తాడిపత్రి సెప్టెంబర్ 13 సాయంత్రం : జర్నలిజమే కాదు సామాజిక బాధ్యతలోనూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ముందుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో అనంతపురం ప్రెస్ క్లబ్ వద్ద జిల్లా అధ్యక్షుడు రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు, మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నగర ప్రజలకు, జర్నలిస్టులకు స్వయంగా విగ్రహాలు, మొక్కలు అందజేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) గత మూడేళ్లుగా నిర్విరామంగా మట్టి విగ్రహాలు, మొక్కలు పంపిణీ చేస్తూ ప్రజల్లో పర్యావరణంపై చైతన్యం నింపుతోందని ప్రశంసించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, పర్యావరణాన్ని కాపాడుకోకపోతే ఎల్ నినో వంటి విపత్తులు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారని, సోలార్, విండ్ పరిశ్రమలతో పాటు కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్ స్కీంను ఏపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881